సాక్షి
బాపట్ల
శుక్రవారం । 27 । జనవరి । 2023



పులిచింతల నీటి నిల్వ


అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టు ప్రస్తుత నీటి నిల్వ 42.2760 టీఎంసీలు ఉండగా ప్రాజెక్టు దిగువకు 4,200 క్యూసెక్కులు వదులుతున్నారు.



సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్: కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద గురువారం 2416 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. కొమ్మమూరు కాల్వకు 1179 క్యూసెక్కులు వదిలారు.

కరోనా జీరో



గుంటూరు మెడికల్: జిల్లా వ్యాప్తంగా బుధవారం కరోనా పాజిటివ్ కేసు ఒక్కటి కూడా నమోదు లేదు. ఎక్కడా మరణాలు సంభవించలేదు.

అభివృద్ధి పతాక ఆవిష్కరిద్దాం

- బాపట్ల జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు
- గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ కె.విజయ కృష్ణన్

నిత్య'నూతనం'.. అభివృద్ధిలో అమితవేగం.. అర్హులందరికీ సంక్షేమం.. నూతన జిల్లాగా ఏర్పడిన అనంతరం బాపట్లలో జరిగిన తొట్టతొలి గణతంత్ర వేడుకలు అంబరాన్నంటాయి. పల్లె పల్లెన, వాడవాడలా సగర్వంగా ఎగిరిన మువ్వన్నెల పతాక ప్రజల్లో గణతంత్ర స్ఫూర్తిని రగిలించింది. వేడుకలకు ప్రధాన వేదికైన బాపట్ల పోలీస్ పరేడ్ గ్రౌండ్ త్రివర్ణ శోభితమైంది. తమ ఇంటివద్దకే వస్తున్న సంక్షేమం.. శకటాల రూపంలో దర్శనమివ్వగా ఆహుతులు కరతాళ ధ్వనులతో హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతం పలికారు. పోలీసు కవాతులు, విద్యార్థుల ప్రదర్శనలు జాతీయభావాన్ని చాటి పరవశింపజేశాయి.

సాక్షి ప్రతినిధి, బాపట్ల: బాపట్ల జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం అన్నిచర్యలు తీసుకొంటుందని జిల్లా కలెక్టర్ కె.విజయ కృష్ణన్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో 74వ గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. ఉదయం 8 గంటలకు జిల్లా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, వందన సమర్పణ చేశారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సంక్షేమంతోపాటు అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున జరుగుతున్నాయన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యంలో భాగంగా ముఖ్యమంత్రి గ్రామ, వార్డు, సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. వ్యవసాయశాఖ పరిధిలో వైఎస్సార్ రైతుభరోసా ద్వారా 6,86,278 మందికి రూ. 883.48 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. వైఎస్సార్ సున్నావడ్డీ కింద 90,469 మందికి రూ.17.66 కోట్లు, వైఎస్సార్ పంటలబీమా కింద 92,119 మందికి రూ.174.02 కోట్లు, జగనన్న అమ్మఒడి కింద 1,19,953 మందికి రూ.79.93 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. జగనన్న విద్యాకానుక కింద 1,14,977 మందికి రూ.22.94 కోట్లు, నాడు–నేడులో భాగంగా 543 పనులకు గానూ రూ.193 కోట్లు, జగనన్న గోరుముద్ద కింద 61803 మందికి రూ. 9.19 కోట్లు, టెక్నికల్ విద్యలో భాగంగా 14582 మందికి గానూ రూ. 36.45 కోట్లతో ట్యాబ్‌లు పంపిణీ చేయటం జరిగిందన్నారు. 30, 463 మంది అర్హులకు రూ. 548.33 కోట్లతో పక్కాగృహాలు నిర్మిస్తున్నామన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద 1,01,188 మందికి రూ.263.89 కోట్లు, వైఎస్సార్ ఆరోగ్య ఆసరా ద్వారా 46,248 మందికి రూ. 26.73 కోట్లు, వైఎస్సార్ పింఛన్ పథకం కింద 2,29,726 మందికి గానూ రూ.62.85 కోట్లు, వైఎస్సార్ చేయూత కింద 85846 మందికి రూ. 439.13 కోట్లు, వైఎస్సార్ ఆసరా కింద 27643 మందికి రూ. 476.75 కోట్లు, వైఎస్సార్ సున్నావడ్డీ కింద 31,775 మందికి రూ.123.86 కోట్లు, వైఎస్సార్ కాపునేస్తం కింద 11081 మందికి రూ. 1662.15 కోట్లు, వైఎస్సార్ వాహనమిత్ర కింద 6471 మందికి రూ. 647.10 కోట్లు, వైఎస్సార్ నేతన్ననేస్తం కింద 8078 మందికి రూ.19.39 కోట్లు, వైఎస్సార్ మత్స్యకార భరోసా కింద 16131 మందికి రూ.92.81 కోట్లు, పీఎంఈజీపీ కింద 55 మందికి రూ.5.28 కోట్లు పంపిణీ చేయటం జరిగిందన్నారు. ఇవే కాకుండా జిల్లాలో పెద్ద ఎత్తున పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. దేశ స్వాతంత్య్రం కోసం ఎనలేని త్యాగాలు చేసిన జాతిపిత మహాత్మాగాంధీతోపాటు అమరులైన ఎందరో మహనీయులకు ఈ సందర్భంగా జోహార్లు తెలుపుతున్నామని కలెక్టర్ తెలిపారు.



సేవలకు సెల్యూట్: ఎన్‌సీసీ కేడెట్స్ నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

గణతంత్ర సంబరం.. ఆనందం అంబరం..

బాపట్ల జిల్లా ఏర్పడిన తర్వాత మొదటిసారి నిర్వహిస్తున్న గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు అధికార యంత్రాంగం వేడుకలకు ఏర్పాట్లు చేసింది. పోలీస్‌పేరెడ్ గ్రౌండ్‌ను జాతీయ జెండాలతో ముస్తాబుచేశారు. వేడుకలు వీక్షించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వాతంత్య్ర సమరయోధుల కుటుంబసభ్యులు, యువకులు, విద్యార్థులు తరలివచ్చారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. జాతీయభావం స్ఫూర్తిగా పలు గీతాలకు చేసిన నృత్య ప్రదర్శలు, వివిధ ప్రతిభా కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అందరి కళ్లల్లో ఆనందం, గుండెల్లో జాతీయస్ఫూర్తి పొంగిపొర్లింది. అధికారులు తమ కుటుంబసభ్యులతో సహా వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వివిధ రంగాల్లో ప్రతిభ కనపరిచినవారిని ప్రశంసా పత్రాలు అందించి, అభినందించారు.



జెండా ఊంచా రహే హమారా: జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ (ఇన్‌సెట్) సందేశం ఇస్తున్న జిల్లా కలెక్టర్ కె. విజయ కృష్ణన్



ఇంటికే వైద్య సేవ: ఆలోచింపజేసిన ఫ్యామిలీ డాక్టర్ శకటం



సేవా దళం: అలరించిన విపత్తు నిర్వహణ శకటం, కవాతు



సేవల ఆలయం: ఆకట్టుకున్న గ్రామ సచివాలయ శకటం

న్యూస్‌రీల్

జిల్లా కోర్టులో గణతంత్ర వేడుకలు



గుంటూరు లీగల్: గణతంత్ర వేడుకలు జిల్లా కోర్టు ప్రాంగణంలో గురువారం జరిగాయి. జిల్లా ప్రధాన న్యాయస్థానం దగ్గర జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి.పార్థసారథి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాత బార్ అసోసియేషన్ వద్ద గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పాలడుగు వెంకటేశ్వర్లు, న్యాయశాఖ ఉద్యోగుల భవనం వద్ద న్యాయశాఖ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పాపిరెడ్డి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కోర్టు, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల న్యాయమూర్తులు, న్యాయశాఖ ఉద్యోగులు, బార్ అసోసియేషన్ కార్యవర్గం, బార్ కౌన్సిల్ సభ్యులు, జీపీ, ఏపీపీలు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

జస్టిస్ గోపాలకృష్ణారావుకు సన్మానం




గుంటూరు లీగల్: ఒకటో అదనపు జిల్లా జడ్జి వెణుతరుమల్లి గోపాల కృష్ణారావు ఏపీ హైకోర్టుకు అదనపు న్యాయమూర్తిగా నియమితులైన విషయం తెలిసిందే. శుక్రవారం హైకోర్టు మొదటి కోర్టు హాలులో ఆయన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం గణతంత్ర వేడుకల అనంతరం న్యాయశాఖ ఉద్యోగుల భవనంలో గోపాలకృష్ణారావును జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి.పార్థసారథి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా కోర్టు, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల న్యాయమూర్తులు, న్యాయశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

జెడ్పీ సీఈఓగా మోహనరావు

మాతృశాఖకు శ్రీనివాసరెడ్డి

గుంటూరు ఎడ్యుకేషన్: జిల్లా ప్రజా పరిషత్ సీఈఓగా జె.మోహనరావు పూర్తి అదనపు బాధ్యతల (ఎఫ్ఏసీ)పై నియమితులయ్యారు. గుంటూరు జిల్లాలో ఎంపీడీఓగా పని చేస్తూ ఇటీవల ఉద్యోగోన్నతిపై గుంటూరు డీఎల్‌డీవోగా పోస్టింగ్ పొందిన మోహనరావును జెడ్పీ డెప్యూటీ సీఈవోగా నియమిస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది బుధవారం ఉత్తర్వులు విడుదల చేశారు. డెప్యూటీ సీఈవోగా రెగ్యులర్ ప్రాతిపదికన పోస్టింగ్ పొందిన మోహనరావుకు సీఈఓగా ఎఫ్ఏసీ బాధ్యతలు అప్పగించారు. అలాగే ప్రస్తుతం డెప్యూటీ సీఈఓగా పని చేస్తున్న వి.సుజాతను బదిలీ చేస్తూ ప్రభుత్వానికి రిపోర్టు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రస్తుతం జెడ్పీ సీఈఓగా పని చేస్తున్న డాక్టర్ జి.శ్రీనివాసరెడ్డిని ఆయన మాతృశాఖ అయిన పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌గా పంపించారు.

జెడ్పీలో గణతంత్ర ఉత్సవం



గుంటూరు ఎడ్యుకేషన్: జిల్లా ప్రజా పరిషత్ ప్రాంగణంలో గురువారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవానికి జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా సురేష్‌కుమార్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. సీఈఓ డాక్టర్ జి.శ్రీనివాసరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన జిల్లాస్థాయి వేడుకల్లో కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా శ్రీనివాసరెడ్డితోపాటు ప్రశంసపత్రాలు అందుకున్న జెడ్పీ ఉద్యోగులను అభినందించారు.

ప్రభుత్వ పాఠశాలల నవీకరణతో మంచి రోజులు

- ప్రభుత్వ ముందుచూపుతో పూర్వ వైభవం చూస్తున్నాం
- కార్పొరేట్ విద్యా వ్యవస్థతో ఏం లాభమనేది తల్లిదండ్రులే ఆలోచించుకోవాలి
- గత 30 ఏళ్లలో కార్పొరేట్ వ్యవస్థతో సాధించిందేముంది
- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బొప్పూడి కృష్ణమోహన్
- ఘనంగా గుంటూరు మాజేటి గురవయ్య హైస్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గుంటూరు ఎడ్యుకేషన్: ప్రభుత్వ పాఠశాలలను ఆధునికీకరించడం ద్వారా విద్యావ్యవస్థలో ఆశాజనక పరిణామాలను చూస్తున్నామని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బొప్పూడి కృష్ణమోహన్ చెప్పారు. గుంటూరు బ్రాడీపేటలోని మాజేటి గురవయ్య హైస్కూల్ పూర్వ విద్యార్థుల వార్షిక సమ్మేళనాన్ని గురువారం సాయంత్రం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పాఠశాల పూర్వ విద్యార్థి జస్టిస్ కృష్ణమోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్న తీరుతో సర్కారు విద్యావ్యవస్థకు మంచి రోజులు వచ్చాయని చెప్పారు. కార్పొరేట్ విద్యాసంస్థల రాకతో గత 30 ఏళ్లలో విద్యారంగంలో ఎన్నో మార్పులు వచ్చాయని, అయితే కార్పొరేట్



మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బొప్పూడి కృష్ణమోహన్

వ్యవస్థతో విద్యార్థులకు ఎటువంటి లాభం చేకూరిందనే విషయాన్ని తల్లిదండ్రులు పునరాలోచన చేయాలని అన్నారు. ప్రభుత్వ, ఎయిడెడ్ రంగంలో ఎంతో పేరు, ప్రఖ్యాతలు గడించిన మంచి విద్యాసంస్థలు కార్పొరేట్ వ్యవస్థతో పోటీ పడలేక కనుమరుగయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ ప్రభుత్వ పాఠశాలల వైభవాన్ని చూడాలని మనసారా కోరుకుంటున్నానని పేర్కొన్నారు. గతంలో కళాశాల విద్య తరువాత ఇంజినీరింగ్ చదువులకు కోచింగ్ పొందేవారని, ప్రస్తుతం 8వ తరగతి నుంచే ఐఐటీ కోచింగ్‌ల పేరుతో విద్యార్థులపై కార్పొరేట్ విద్యాసంస్థలు ఒత్తిడి తెస్తున్నాయని చెప్పారు. విద్యావ్యవస్థకు పూర్వ వైభవాన్ని తెచ్చేందుకు పూర్వ విద్యార్థులు తమ వంతు బాధ్యత తీసుకోవాలని సూచించారు. తాను మాజేటి గురవయ్య హైస్కూల్లో 1977–80 మధ్య కాలంలో 8,9,10 తరగతులు చదివానని గుర్తు చేసుకుని, నాడు తనకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయుల పేర్లను చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థి, కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ, పూర్వ విద్యార్థి సంఘ ప్రతినిధులు ఎంపీడీ భానుప్రసాద్, కె.రామ్‌నాథ్‌బాబు, ఎం.కోదండ రామారావు, న్యాయవాది చుండూరు సుందరరామ శర్మ, మాజేటి ఎంవీఆర్‌కే ముత్యాలు, పాఠశాల కార్యదర్శి మాజేటి వీఎస్ఆర్ ప్రసాద్, హెచ్ఎం శారదాదేవి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు



ముఖ్యమంత్రి సభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న మంత్రులు రజిని, అంబటి, ఎమ్మెల్సీ రఘురాం, ఎమ్మెల్యే బొల్లా

వినుకొండ(నూజెండ్ల): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 30వ తేదీ వినుకొండ పర్యటన నేపథ్యంలో మంత్రులు విడదల రజిని, అంబటి రాంబాబు ముఖ్యమంత్రి ప్రోగ్రామ్స్ కో–ఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. వినుకొండ మున్సిపల్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, ఎస్పీ రవిశంకర్ రెడ్డితో పాటు పలువురు ఉన్నతాధికారులు మున్సిపల్, రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులతో ముఖ్యమంత్రి సభా ప్రాంగణం, హెలీప్యాడ్, భద్రత ఏర్పాట్లు, ట్రాఫిక్ తదితర అంశాలపై చర్చించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముఖ్యమంత్రి హెలికాప్టర్ దిగేందుకు వీలుగా స్థలాన్ని ఎంపిక చేశారు. వెల్లటూరు రోడ్డులోని బొల్లా బ్రహ్మనాయుడు ఎస్టేట్‌లో ముఖ్యమంత్రి సభా ప్రాంగణం ఎంపిక చేసినట్లు తెలిపారు.

సీఎం సభను విజయవంతం చేయాలి..

ఈ సందర్భంగా మీడియాతో మంత్రులు విడదల రజిని, అంబటి రాంబాబు, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న చేదోడు పథకం సభ వినుకొండలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమానికి వేలాదిగా ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

కూలీల మినీ ట్రక్ బోల్తా, ఒకరు మృతి

- ఇద్దరి పరిస్థితి విషమం
- ఏడుగురికి తీవ్రగాయాలు

జే.పంగులూరు: టైర్ పంక్చర్ అవడంతో కూలీల మినీ ట్రక్ బోల్తాపడి ఒకరు దుర్మరణం చెందగా ఏడుగురికి తీవ్రగాయాలు, 11 మందికి స్వల్పగాయాలయ్యాయి. ఈఘటన ఈ ఘటన మండల పరిధిలోని జాతీయ రహదారిపై జాగర్లమూడివారిపాలెం గ్రామ సమీపంలో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. జాగర్లమూడివారి పాలెం గ్రామానికి చెందిన 25 మంది కూలీలు గత మూడురోజుల నుంచి ముండ్లమూరు మండలం తమ్మలూరు గ్రామాల్లో మిరపకాయ కూలి పనులకు వెళుతున్నారు. రోజు మాదిరిగానే ఉదయం 9 గంటలకు 25 మంది కూలీలతో ఆటో తమ్మలూరు గ్రామం నుంచి వెళ్లి పని ముగించుకొని తిరిగి వస్తున్నారు. జాగర్లమూడివారిపాలెం గ్రామం 100 మీటర్ల దూరం ఉండనగా కొన్ని నిమిషాల్లోనే ఇంటికి చేరుకుంటారనే లోపే, కూలీలు ప్రయాణిస్తున్న ఆటో వెనక



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఐ

చక్రం పంక్చర్ అయ్యింది. దీనితో కూలీల ఆటో బోల్తా పడింది. ప్రమాదంలో నంబూరు రంగమ్మ (26) ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందింది. ఒంగోలు రిమ్స్‌లో చికిత్స పొందుతున్న కల్లూరి నాగమణి, నంబూరి రామతీర్థం అనే ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఏడుగురు కూలీలకు తీవ్ర గాయలు కాగా 11 మంది కూలీలకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి 108లో తరలించారు. తీవ్రగాయలైన కూలీలను ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. ఘటనపై రేణింగవరం ఎస్ఐ తిరుపతిరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బలీయమైన శక్తిగా భారత్

ఏఎన్‌యూ వీసీ రాజశేఖర్



వేడుకల్లో ప్రసంగిస్తున్న వీసీ రాజశేఖర్

ఏఎన్‌యూ(గుంటూరు): ప్రపంచంలోనే బలీయమైన శక్తిగా భారత్ ఎదుగుతోందని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వీసీ ఆచార్య పి.రాజశేఖర్ చెప్పారు. నాగార్జున యూనివర్సిటీలో గురువారం గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. వీసీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అగ్ర రాజ్యాలకు దీటుగా భారత్ ఎదిగేందుకు మన రాజ్యాంగం ఎంతో దోహదం చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ స్ఫూర్తితో ఏఎన్‌యూలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, గణతంత్ర దినోత్సవ వేడుకల కన్వీనర్ ఆచార్య పి.సిద్ధయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలోని వివిధ విభాగాలు ప్రదర్శించిన శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కొన్ని విభాగాలకు వీసీ బహుమతులు అందించారు.

నిమ్మకాయల ధరలు



తెనాలిటౌన్: తెనాలి మార్కెట్‌యార్డులో గురువారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.1,400, గరిష్ట ధర రూ.2,100, మోడల్ ధర రూ.1,700 వరకు పలికింది.



● భారత్ కీర్తి మెరుగౌను

గణతంత్ర దినోత్సవం సందర్భంగా చిలకలూరిపేట ఏఎంజీ స్కూల్‌లో సంబరాలు అంబరాన్నంటాయి. ఓ విద్యార్థిని జాతీయ జెండా రంగులతో రూపొందించిన భారీ గౌను ధరించి అందరినీ సంభ్రమాశ్చర్యాల్లో ముంచెత్తింది. భారత్ కీర్తి మెరుగౌనని నినదించింది. – చిలకలూరిపేట

బడుగు వికాసం, పీఎంఈజీపీ రుణాలు పంపిణీ

లబ్ధిదారులకు రూ.1.20కోట్ల చెక్కులు పంపిణీ చేసిన కలెక్టర్ విజయకృష్ణన్



లబ్ధిదారులకు వాహనాలు అందిస్తున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ వకుల్ జిందాల్

కర్లపాలెం: జగనన్న బడుగు వికాసం, పీఎంఈజీపీ పథకాలలో కర్లపాలెం మండల పరిధిలో మొత్తం రూ.1.20కోట్ల విలువైన రుణాలను 11మంది లబ్ధిదారులకు గణతంత్ర దినోత్సవంలో కలెక్టర్ విజయకృష్ణన్ చేతుల మీదుగా పంపిణీ చేశామని కర్లపాలెం వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం శ్రీనివాసులరెడ్డి తెలిపారు. బాపట్ల జిల్లా కేంద్రంలో జరిగిన వేడుకలలో వైఎస్సార్ క్రాంతిపథం సహకారంతో బడుగు బలహీన వర్గాలకు జీవనోపాధుల గ్రౌండింగ్ మేళా గురువారం నిర్వహించారు. జగనన్న బడుగు వికాసం పథకంలో ఏడుగురు లబ్ధిదారులకు కలెక్టర్ విజయకృష్ణన్ చేతుల మీదుగా యూనియన్ బ్యాంకు నుంచి 2, ఇండియన్ బ్యాంక్ నుంచి ఒకటి, స్టేట్ బ్యాంకు నుంచి నాలుగు కార్లు, మరొక లబ్ధిదారునికి ప్రైవేటు బ్యాంకు నుంచి పొక్లెయిన్ అందజేశారు. పీఎం ఈజీపీ పథకంలో ఇద్దరికి టెంట్‌హౌస్, ఇద్దరికి పిండి మిల్లులకు రుణాలు మంజూరు చేసినట్లు ఏపీఎం వివరించారు. డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ బి.అర్జున్‌రావు, బాపట్ల ఏరియా కో–ఆర్డినేటర్ ఎ.లక్ష్మణాచారి, మండల సమైఖ్య అధ్యక్షురాలు సీహెచ్ ధనలక్ష్మి, సీసీలు పూర్ణ చంద్రరావు, శివకోటేశ్వరరావు, లక్ష్మీసోమేశ్వరి, వీఓఏలు పాల్గొన్నారు.

రూ.8.51కోట్ల విలువైన వాహనాలు అందజేత..

బాపట్ల: గణతంత్ర వేడుకల్లో భాగంగా గురువారం డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో వాహనాలు, యూనిట్లను లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ కె.విజయకృష్ణన్ పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా రూ.8.51 కోట్ల విలువైన 121 వాహనాలను పంపిణీ చేస్తున్నామని ప్రకటించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, జిల్లా సంయుక్త కలెక్టర్ దాక్టర్ కె. శ్రీనివాసులు, డీఆర్‌డీఏ పీడీ అర్జునరావు, డీఆర్ఓ లక్ష్మీశివ జ్యోతి, మత్స్యశాఖ జేడీ పి.సురేష్, పరిశ్రమలశాఖ జీఎం మదన్మోహన్, ఎల్‌డీఎం కృష్ణానాయక్ పాల్గొన్నారు.

శకటంలో కల్యాణమస్తు



వైఎస్సార్ కల్యాణమస్తులో శకటంపై వివాహం చేసుకుంటున్న నూతన వధూవరులు

గణతంత్ర వేడుకల్లో ఏర్పాటు చేసిన కల్యాణమస్తు శకటంలో నూతన వధువరులు వివాహం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే కర్లపాలెం మండలం గణపవరం గ్రామానికి చెందిన యెనుమల నందిని, వరుడు కర్రి నాగఫణిలు బాపట్ల పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన శకటంలో ఏర్పాటు చేసిన కల్యాణమండం సెట్‌లో శాస్త్రోక్తంగా గురువారం వివాహం చేసుకున్నారు. శకటంపై వివాహం చేసుకోవటం ఎంతో సంతోషంగా ఉందని వధూవరులు పేర్కొన్నారు. బంధుమిత్రులు సైతం శకటంలో జరిగిన వివాహానికి హాజరవగా, వీక్షకులు ఆశ్చర్యానందాల్లో మునిగి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఉన్నతాధికారులు సైతం నూతన జంటను ఆశీర్వదించారు. – బాపట్ల

ఉత్తమ సేవలకు గణసత్కారం

బాపట్ల జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఉత్తమ అధికారులకు బాపట్ల పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన గణతంత్ర వేడుకల్లో గురువారం జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ప్రశంసా పత్రాలు అందించి, సేవలను కొనియాడారు. జేసీ డాక్టర్ కె.శ్రీనివాసులు, ఎస్పీ వకుల్ జిందాల్ పాల్గొన్నారు.

–బాపట్ల అర్బన్



కలెక్టర్ విజయకృష్ణన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న అడిషనల్ ఎస్పీ మహేష్



కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న డ్వామా పీడీ వై.శంకర్ నాయక్



ఫైర్ ఆఫీసర్ మాధవ్ నాయుడు



డీఆర్‌డీఏ పీడీ అర్జున్ రావు



పశు సంవర్థక శాఖ అధికారి హనుమంతరావు



సర్వేయర్ శ్రీనివాసరావు



డీసీఆర్బీ డీఎస్పీ గోలి లక్ష్మయ్య



బాపట్ల పట్టణ ఎస్ఐ ఎండీ రఫీ



బాపట్ల రూరల్ సీఐ వేణుగోపాలరెడ్డి



శానిటరీ ఇన్‌స్పెక్టర్ కొండయ్య



ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయ



డీపీఎం లక్ష్మణాచారి



రేపల్లె డీఎస్పీ టి.మురళీకృష్ణ



పోలీస్ కార్యాలయం ఏఓ వై.శివప్రసాదరావు



సూపరింటెండెంట్ కరిముల్లా



చుండూరు సీఐ కల్యాణ్ రాజ్



చీరాల రూరల్ సీఐ మల్లిఖార్జునరావు



జిల్లా డీసీఆర్బీ ఎస్ఐ అబ్దుల్ బషీర్



సెబ్ ఏఈఎస్ జి.నరసింహారావు

అభివృద్ధి శకటం.. సంక్షేమ మకుటం





విన్యాసాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఆకట్టుకునేవిధంగా శకటాల ప్రదర్శన, స్టాల్స్, సాంస్కృతిక కార్యక్రమాలు

బాపట్ల: జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ వెల్లడించారు. గురువారం 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బాపట్ల పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధులు చీరాలకు చెందిన పింగళి వెంకయ్య మనుమారాలు రమాదేవిని, యాజిలికి చెందిన యారం వెంకయ్య భార్య అన్నమ్మను కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్లు ఆకట్టుకున్నాయి. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని తెలియజేసేలా వ్యవసాయ శాఖ, గృహ నిర్మాణం, డీఆర్‌డీఏ, మత్స్యశాఖ, డ్వామా, విద్యాశాఖ, అగ్నిమాపక శాఖ, అటవీశాఖ, పంచాయతీ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, జాతీయ రహదారుల సంస్థ, చేనేత జౌళీ శాఖలు ఏర్పాటు చేసిన శకటాలు అలరించాయి. డీఆర్‌డీఏ, గృహ నిర్మాణ శాఖల శకటాలకు ప్రథమ బహుమతి లభించింది. చేనేత జౌళీ, విద్యాశాఖకు రెండవ బహుమతి దక్కింది. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు జాతీయభావాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి, జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీశివజ్యోతి, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి రవీంద్ర, చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి సరోజిని, రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి పార్థసారథి, అదనపు ఎస్.పి మహేష్, జిల్లా అధికారులు, పాఠశాలలు విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

జెండా వందనం చేసిన ఎస్పీ వకుల్ జిందాల్



జెండా వందనం చేస్తున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, అడిషనల్ ఎస్పీ పి.మహేష్

బాపట్లటౌన్: గణతంత్ర దినోత్సవంలో భాగంగా గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ వకుల్‌జిందాల్ జాతీయ జెండా ఎగురవేశారు. తొలుత పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో పేరేడ్ కమాండర్ అడ్మిన్ ఆర్ఐ ఎల్.మన్మథరావు ఆధ్వర్యంలో సమర్పించిన గౌరవ వందనంను ఎస్పీ స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధనకోసం కృషిచేసిన మహనీయుల జీవితాలను నేటియువతరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జిల్లాలోని పోలీస్‌శాఖ పరిధిలో 34 మందికి ప్రశంసా పత్రాలు అందజేశారన్నారు. అడిషనల్ ఎస్పీ పి.మహేష్, జిల్లా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

డీఎస్పీ శ్రీనివాసరెడ్డికి పోలీసు ప్రతిభ పురస్కారం

యర్రంవారిపాలెంకు వన్నె తెచ్చిన పోలీసు అధికారి



యర్రంవారిపాలెం (కారంచేడు): ప్రభుత్వ ప్రతిష్టాత్మక పోలీసు ప్రతిభ పురస్కారానికి మండలంలోని యర్రంవారిపాలెం గ్రామానికి చెందిన యర్రం శ్రీనివాసరెడ్డి ఎంపికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి గురువారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రస్తుతం ఈయన నంద్యాల జిల్లా డోన్ డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ విషయం తెలిసిన గ్రామస్తులు ఆనంద డోలికల్లో తేలియాడారు. ఆయనకు ఫోన్ ద్వారా అభినందనలు తెలిపారు. గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు యర్రం రాఘవరెడ్డి దంపతుల కుమారుడే శ్రీనివాసరెడ్డి. చిన్నతనం నుంచే తండ్రి ఆశయాలు, పోరాట ప్రతిమ కలిగిన శ్రీనివాసరెడ్డి ప్రజలకు సేవ చేయాలనే తలంపుతోనే పోలీసుశాఖను ఎన్నుకున్నారు. ప్రకాశం, విజయవాడ, చిత్తూరు, నెల్లూరు, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో వివిధ హోదాల్లో పనిచేసిన ఆయన ఎలాంటి అవినీతికి తావు లేకుండా, మంచి ప్రతిభ, సేవా భావం కలిగిన పోలీసు అధికారిగా పేరు, ప్రఖ్యాతలు గడించారు. పోలీస్ శాఖలో మాత్రమే కాకుండా ఆయన వ్యక్తిగతంగాను ఎన్నో సేవా కార్యాక్రమాలు చేపట్టారు. పేద విద్యార్థులకు అవసరమైన ఆర్థికసహాయాలు అందించారు. విశేష సేవా, ప్రతిభా కార్యక్రమాలను గుర్తించి ప్రభుత్వం 'ఇండియన్ పోలీసు మెడల్'కు ఎంపిక చేసి సత్కరించనుంది. ఈయన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, మార్కెటింగ్, సహకార రంగ ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డికి స్వయాన మేనల్లుడు. అవార్డుకు ఎంపికయిన శ్రీనివాసరెడ్డికి బ్రహ్మానందరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

హక్కులు, అధికారాలను కాపాడతాం

- పల్నాడు జిల్లా ప్రజలకు హామీ ఇచ్చిన ఎస్పీ రవిశంకర్‌రెడ్డి
- జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు



జాతీయ పతాకం ఎగుర వేసి సెల్యూట్ చేస్తున్న ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, అదనపు ఎస్పీ బిందుమాధవ్

నరసరావుపేట: భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కులు, అధికారాలను కాపాడుతూ వాటిని స్వేచ్ఛగా అనుభవించేందుకు అహర్నిశలు కృషి చేస్తామని జిల్లా పోలీస్ శాఖ తరపున హామీ ఇస్తున్నామని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, పోలీస్ అధికారులు స్పష్టం చేశారు. 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం ఘనంగా గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. త్రివర్ణ పతాకాన్ని ఎస్పీ, పోలీస్ అధికారులు ఎగురవేయగా, పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. జిల్లా అదనపు ఎస్పీ జి.బిందుమాధవ్, డీఎస్పీలు సి.విజయభాస్కర్‌రావు, షేక్ షరీఫుద్దీన్, యు.రవిచంద్ర, జయరాం ప్రసాద్, చిన్నికృష్ణ, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక సంబరాలు

సాక్షి, నరసరావుపేట: నరసరావుపేట డీఎస్ఏ స్టేడియంలో గణతంత్ర వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు, సాధారణ ప్రజలు, అధికారులతో స్టేడియం నిండిపోయింది. మువ్వన్నెల జెండాల రెపరెపలతో శోభాయమానంగా మారింది. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రభుత్వ శాఖలు తమ శకటాలను అందంగా అలంకరించి ప్రదర్శించారు. ప్రభుత్వం ఆయా శాఖల ద్వారా చేస్తున్న పనులను శకటాల ద్వారా తెలియజేశారు. శకటాల ప్రదర్శన వీక్షకులను ఆకట్టుకుంది. ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, ఇతర అధికారులు, ప్రజలు, విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు.

సాక్షి
బాపట్ల
శుక్రవారం । 27 । జనవరి । 2023



పులిచింతల నీటి నిల్వ


అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టు ప్రస్తుత నీటి నిల్వ 42.2760 టీఎంసీలు ఉండగా ప్రాజెక్టు దిగువకు 4,200 క్యూసెక్కులు వదులుతున్నారు.



సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్ : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద గురువారం 2416 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. కొమ్మమూరు కాల్వకు 1179 క్యూసెక్కులు వదిలారు.

కరోనా జీరో



గుంటూరు మెడికల్: జిల్లా వ్యాప్తంగా బుధవారం కరోనా పాజిటివ్ కేసు ఒక్కటి కూడా నమోదు లేదు. ఎక్కడా మరణాలు సంభవించలేదు.

న్యూస్‌రీల్

జిల్లా కోర్టులో గణతంత్ర వేడుకలు



గుంటూరు లీగల్: గణతంత్ర వేడుకలు జిల్లా కోర్టు ప్రాంగణంలో గురువారం జరిగాయి. జిల్లా ప్రధాన న్యాయస్థానం దగ్గర జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి.పార్థసారథి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాత బార్ అసోసియేషన్ వద్ద గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పాలడుగు వెంకటేశ్వర్లు, న్యాయశాఖ ఉద్యోగుల భవనం వద్ద న్యాయశాఖ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పాపిరెడ్డి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కోర్టు, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల న్యాయమూర్తులు, న్యాయశాఖ ఉద్యోగులు, బార్ అసోసియేషన్ కార్యవర్గం, బార్ కౌన్సిల్ సభ్యులు, జీపీ, ఏపీపీలు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

జస్టిస్ గోపాలకృష్ణారావుకు సన్మానం



గుంటూరు లీగల్: ఒకటో అదనపు జిల్లా జడ్జి వెణుతరుమల్లి గోపాల కృష్ణారావు ఏపీ హైకోర్టుకు అదనపు న్యాయమూర్తిగా నియమితులైన విషయం తెలిసిందే. శుక్రవారం హైకోర్టు మొదటి కోర్టు హాలులో ఆయన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం గణతంత్ర వేడుకల అనంతరం న్యాయశాఖ ఉద్యోగుల భవనంలో గోపాలకృష్ణారావును జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి.పార్థసారథి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా కోర్టు, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల న్యాయమూర్తులు, న్యాయశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

జెడ్పీ సీఈఓగా మోహనరావు

మాతృశాఖకు శ్రీనివాసరెడ్డి

గుంటూరు ఎడ్యుకేషన్: జిల్లా ప్రజా పరిషత్ సీఈఓగా జె.మోహనరావు పూర్తి అదనపు బాధ్యతల (ఎఫ్ఏసీ)పై నియమితులయ్యారు. గుంటూరు జిల్లాలో ఎంపీడీఓగా పని చేస్తూ ఇటీవల ఉద్యోగోన్నతిపై గుంటూరు డీఎల్‌డీవోగా పోస్టింగ్ పొందిన మోహనరావును జెడ్పీ డెప్యూటీ సీఈవోగా నియమిస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది బుధవారం ఉత్తర్వులు విడుదల చేశారు. డెప్యూటీ సీఈవోగా రెగ్యులర్ ప్రాతిపదికన పోస్టింగ్ పొందిన మోహనరావుకు సీఈఓగా ఎఫ్ఏసీ బాధ్యతలు అప్పగించారు. అలాగే ప్రస్తుతం డెప్యూటీ సీఈఓగా పని చేస్తున్న వి.సుజాతను బదిలీ చేస్తూ ప్రభుత్వానికి రిపోర్టు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రస్తుతం జెడ్పీ సీఈఓగా పని చేస్తున్న డాక్టర్ జి.శ్రీనివాసరెడ్డిని ఆయన మాతృశాఖ అయిన పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌గా పంపించారు.

జెడ్పీలో గణతంత్ర ఉత్సవం



గుంటూరు ఎడ్యుకేషన్: జిల్లా ప్రజా పరిషత్ ప్రాంగణంలో గురువారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవానికి జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా సురేష్‌కుమార్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. సీఈఓ డాక్టర్ జి.శ్రీనివాసరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన జిల్లాస్థాయి వేడుకల్లో కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా శ్రీనివాసరెడ్డితోపాటు ప్రశంసపత్రాలు అందుకున్న జెడ్పీ ఉద్యోగులను అభినందించారు.

అభివృద్ధి పతాక ఆవిష్కరిద్దాం

- బాపట్ల జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు
- గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ కె.విజయ కృష్ణన్

నిత్య'నూతనం'.. అభివృద్ధిలో అమితవేగం.. అర్హులందరికీ సంక్షేమం.. నూతన జిల్లాగా ఏర్పడిన అనంతరం బాపట్లలో జరిగిన తొట్టతొలి గణతంత్ర వేడుకలు అంబరాన్నంటాయి. పల్లె పల్లెన, వాడవాడలా సగర్వంగా ఎగిరిన మువ్వన్నెల పతాక ప్రజల్లో గణతంత్ర స్ఫూర్తిని రగిలించింది. వేడుకలకు ప్రధాన వేదికైన బాపట్ల పోలీస్ పరేడ్ గ్రౌండ్ త్రివర్ణ శోభితమైంది. తమ ఇంటివద్దకే వస్తున్న సంక్షేమం.. శకటాల రూపంలో దర్శనమివ్వగా ఆహుతులు కరతాళ ధ్వనులతో హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతం పలికారు. పోలీసు కవాతులు, విద్యార్థుల ప్రదర్శనలు జాతీయభావాన్ని చాటి పరవశింపజేశాయి.

సాక్షి ప్రతినిధి, బాపట్ల: బాపట్ల జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం అన్నిచర్యలు తీసుకొంటుందని జిల్లా కలెక్టర్ కె.విజయ కృష్ణన్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరెడ్ గ్రౌండ్‌లో 74వ గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. ఉదయం 8 గంటలకు జిల్లా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, వందన సమర్పణ చేశారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సంక్షేమంతోపాటు అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున జరుగుతున్నాయన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యంలో భాగంగా ముఖ్యమంత్రి గ్రామ, వార్డు, సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. వ్యవసాయశాఖ పరిధిలో వైఎస్సార్ రైతుభరోసా ద్వారా 6,86,278 మందికి రూ. 883.48 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. వైఎస్సార్ సున్నావడ్డీ కింద 90,469 మందికి రూ.17.66 కోట్లు, వైఎస్సార్ పంటలబీమా కింద 92,119 మందికి రూ.174.02 కోట్లు, జగనన్న అమ్మఒడి కింద 1,19,953 మందికి రూ.79.93 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. జగనన్న విద్యాకానుక కింద 1,14,977 మందికి రూ.22.94 కోట్లు, నాడు–నేడులో భాగంగా 543 పనులకు గానూ రూ.193 కోట్లు, జగనన్న గోరుముద్ద కింద 61803 మందికి రూ. 9.19 కోట్లు, టెక్నికల్ విద్యలో భాగంగా 14582 మందికి గానూ రూ. 36.45 కోట్లతో ట్యాబ్‌లు పంపిణీ చేయటం జరిగిందన్నారు. 30, 463 మంది అర్హులకు రూ. 548.33 కోట్లతో పక్కాగృహాలు నిర్మిస్తున్నామన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద 1,01,188 మందికి రూ.263.89 కోట్లు, వైఎస్సార్ ఆరోగ్య ఆసరా ద్వారా 46,248 మందికి రూ. 26.73 కోట్లు, వైఎస్సార్ పింఛన్ పథకం కింద 2,29,726 మందికి గానూ రూ.62.85 కోట్లు, వైఎస్సార్ చేయూత కింద 85846 మందికి రూ. 439.13 కోట్లు, వైఎస్సార్ ఆసరా కింద 27643 మందికి రూ. 476.75 కోట్లు, వైఎస్సార్ సున్నావడ్డీ కింద 31,775 మందికి రూ.123.86 కోట్లు, వైఎస్సార్ కాపునేస్తం కింద 11081 మందికి రూ. 1662.15 కోట్లు, వైఎస్సార్ వాహనమిత్ర కింద 6471 మందికి రూ. 647.10 కోట్లు, వైఎస్సార్ నేతన్ననేస్తం కింద 8078 మందికి రూ.19.39 కోట్లు, వైఎస్సార్ మత్స్యకార భరోసా కింద 16131 మందికి రూ.92.81 కోట్లు, పీఎంఈజీపీ కింద 55 మందికి రూ.5.28 కోట్లు పంపిణీ చేయటం జరిగిందన్నారు. ఇవే కాకుండా జిల్లాలో పెద్ద ఎత్తున పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎనలేని త్యాగాలు చేసిన జాతిపిత మహాత్మాగాం. దీతోపాటు అమరులైన ఎందరో మహనీయులకు ఈ సందర్భంగా జోహార్లు తెలుపుతున్నామని కలెక్టర్ తెలిపారు.



సేవలకు సెల్యూట్: ఎన్‌సీసీ కేడెట్స్ నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

గణతంత్ర సంబరం.. ఆనందం అంబరం..

బాపట్ల జిల్లా ఏర్పడిన తర్వాత మొదటిసారి నిర్వహిస్తున్న గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు అధికార యంత్రాంగం వేడుకలకు ఏర్పాట్లు చేసింది. పోలీస్‌పేరెడ్ గ్రౌండ్‌ను జాతీయ జెండాలతో ముస్తాబుచేశారు. వేడుకలు వీక్షించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబసభ్యులు, యువకులు, విద్యార్థులు తరలివచ్చారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. జాతీయభావం స్ఫూర్తిగా పలు గీతాలకు చేసిన నృత్య ప్రదర్శలు, వివిధ ప్రతిభా కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అందరి కళ్లల్లో ఆనందం, గుండెల్లో జాతీయస్ఫూర్తి పొంగిపొర్లింది. అధికారులు తమ కుటుంబసభ్యులతో సహా వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వివిధ రంగాల్లో ప్రతిభ కనపరిచినవారిని ప్రశంసా పత్రాలు అందించి, అభినందించారు.



జెండా ఊంచా రహే హమారా: జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ (ఇన్‌సెట్) సందేశం ఇస్తున్న జిల్లా కలెక్టర్ కె. విజయ కృష్ణన్



ఇంటికే వైద్య సేవ: ఆలోచింపజేసిన ఫ్యామిలీ డాక్టర్ శకటం



సేవా దళం: అలరించిన విపత్తు నిర్వహణ శకటం, కవాతు



సేవల ఆలయం: ఆకట్టుకున్న గ్రామ సచివాలయ శకటం

ప్రభుత్వ పాఠశాలల నవీకరణతో మంచి రోజులు

- ప్రభుత్వ ముందుచూపుతో పూర్వ వైభవం చూస్తున్నాం
- కార్పొరేట్ విద్యా వ్యవస్థతో ఏం లాభమనేది తల్లిదండ్రులే ఆలోచించుకోవాలి
- గత 30 ఏళ్లలో కార్పొరేట్ వ్యవస్థతో సాధించిందేముంది
- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బొప్పూడి కృష్ణమోహన్
- ఘనంగా గుంటూరు మాజేటి గురవయ్య హైస్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గుంటూరు ఎడ్యుకేషన్: ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకీకరించడం ద్వారా విద్యావ్యవస్థలో ఆశాజనక పరిణామాలను చూస్తున్నామని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బొప్పూడి కృష్ణమోహన్ చెప్పారు. గుంటూరు బ్రాడీపేటలోని మాజేటి గురవయ్య హైస్కూల్ పూర్వ విద్యార్థుల వార్షిక సమ్మేళనాన్ని గురువారం సాయంత్రం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పాఠశాల పూర్వ విద్యార్థి జస్టిస్ కృష్ణమోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్న తీరుతో సర్కారు విద్యావ్యవస్థకు మంచి రోజులు వచ్చాయని చెప్పారు. కార్పొరేట్ విద్యాసంస్థల రాకతో గత 30 ఏళ్లలో విద్యారంగంలో ఎన్నో మార్పులు వచ్చాయని, అయితే కార్పొరేట్



మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బొప్పూడి కృష్ణమోహన్

వ్యవస్థతో విద్యార్థులకు ఎటువంటి లాభం చేకూరిందనే విషయాన్ని తల్లిదండ్రులు పునరాలోచన చేయాలని అన్నారు. ప్రభుత్వ, ఎయిడెడ్ రంగంలో ఎంతో పేరు, ప్రఖ్యాతలు గడించిన మంచి విద్యాసంస్థలు కార్పొరేట్ వ్యవస్థతో పోటీ పడలేక కనుమరుగయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ ప్రభుత్వ పాఠశాలల వైభవాన్ని చూడాలని మనసారా కోరుకుంటున్నానని పేర్కొన్నారు. గతంలో కళాశాల విద్య తరువాత ఇంజినీరింగ్ చదువులకు కోచింగ్ పొందేవారని, ప్రస్తుతం 8వ తరగతి నుంచే ఐఐటీ కోచింగ్‌ల పేరుతో విద్యార్థులపై కార్పొరేట్ విద్యాసంస్థలు ఒత్తిడి తెస్తున్నాయని చెప్పారు. విద్యావ్యవస్థకు పూర్వ వైభవాన్ని తెచ్చేందుకు పూర్వ విద్యార్థులు తమ వంతు బాధ్యత తీసుకోవాలని సూచించారు. తాను మాజేటి గురవయ్య హైస్కూల్లో 1977–80 మధ్య కాలంలో 8,9,10 తరగతులు చదివానని గుర్తు చేసుకుని, నాడు తనకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయుల పేర్లను చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థి, కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ, పూర్వ విద్యార్థి సంఘ ప్రతినిధులు ఎంపీడీ భానుప్రసాద్, కె.రామ్‌నాథ్‌బాబు, ఎం.కోదండ రామారావు, న్యాయవాది చుండూరు సుందరరామ శర్మ, మాజేటి ఎంవీఆర్‌కే ముత్యాలు, పాఠశాల కార్యదర్శి మాజేటి వీఎస్ఆర్ ప్రసాద్, హెచ్‌ఎం శారదాదేవి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు



ముఖ్యమంత్రి సభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న మంత్రులు రజని, అంబటి, ఎమ్మెల్సీ రఘురాం, ఎమ్మెల్యే బొల్లా

వినుకొండ(నూజెండ్ల): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 30వ తేదీ వినుకొండ పర్యటన నేపథ్యంలో మంత్రులు విడదల రజిని, అంబటి రాంబాబు ముఖ్యమంత్రి ప్రోగ్రామ్స్ కో–ఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. వినుకొండ మున్సిపల్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, ఎస్పీ రవిశంకర్ రెడ్డితో పాటు పలువురు ఉన్నతాధికారులు మున్సిపల్, రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులతో ముఖ్యమంత్రి సభా ప్రాంగణం, హెలీప్యాడ్, భద్రత ఏర్పాట్లు, ట్రాఫిక్ తదితర అంశాలపై చర్చించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముఖ్యమంత్రి హెలికాప్టర్ దిగేందుకు వీలుగా స్థలాన్ని ఎంపిక చేశారు. వెల్లటూరు రోడ్డులోని బొల్లా బ్రహ్మనాయుడు ఎస్టేట్‌లో ముఖ్యమంత్రి సభా ప్రాంగణం ఎంపిక చేసినట్లు తెలిపారు.

సీఎం సభను విజయవంతం చేయాలి..

ఈ సందర్భంగా మీడియాతో మంత్రులు విడదల రజిని, అంబటి రాంబాబు, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న చేదోడు పథకం సభ వినుకొండలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమానికి వేలాదిగా ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

కూలీల మినీ ట్రక్ బోల్తా, ఒకరు మృతి

- ఇద్దరి పరిస్థితి విషమం
- ఏడుగురికి తీవ్రగాయాలు



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఐ

జే.పంగులూరు: టైర్ పంక్చర్ అవడంతో కూలీల మినీ ట్రక్ బోల్తాపడి ఒకరు దుర్మరణం చెందగా ఏడుగురికి తీవ్రగాయాలు, 11 మందికి స్వల్పగాయాలయ్యాయి. ఈఘటన ఈ ఘటన మండల పరిధిలోని జాతీయ రహదారిపై జాగర్లమూడివారిపాలెం గ్రామ సమీపంలో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. జాగర్లమూడివారి పాలెం గ్రామానికి చెందిన 25 మంది కూలీలు గత మూడురోజుల నుంచి ముండ్లమూరు మండలం తమ్మలూరు గ్రామాల్లో మిరపకాయ కూలి పనులకు వెళుతున్నారు. రోజు మాదిరిగానే ఉదయం 9 గంటలకు 25 మంది కూలీలతో ఆటో తమ్మలూరు గ్రామం నుంచి వెళ్లి పని ముగించుకొని తిరిగి వస్తున్నారు. జాగర్లమూడివారిపాలెం గ్రామం 100 మీటర్ల దూరం ఉండనగా కొన్ని నిమిషాల్లోనే ఇంటికి చేరుకుంటారనే లోపే, కూలీలు ప్రయాణిస్తున్న ఆటో వెనక చక్రం పంక్చర్ అయ్యింది. దీనితో కూలీల ఆటో బోల్తా పడింది. ప్రమాదంలో నంబూరు రంగమ్మ (26) ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందింది. ఒంగోలు రిమ్స్‌లో చికిత్స పొందుతున్న కల్లూరి నాగమణి, నంబూరి రామతీర్థం అనే ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఏడుగురు కూలీలకు తీవ్ర గాయలు కాగా 11 మంది కూలీలకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి 108లో తరలించారు. తీవ్రగాయలైన కూలీలను ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. ఘటనపై రేణింగవరం ఎస్‌ఐ తిరుపతిరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బలీయమైన శక్తిగా భారత్

ఏఎన్‌యూ వీసీ రాజశేఖర్



వేడుకల్లో ప్రసంగిస్తున్న వీసీ రాజశేఖర్

ఏఎన్‌యూ(గుంటూరు): ప్రపంచంలోనే బలీయమైన శక్తిగా భారత్ ఎదుగుతోందని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వీసీ ఆచార్య పి.రాజశేఖర్ చెప్పారు. నాగార్జున యూనివర్సిటీలో గురువారం గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. వీసీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అగ్ర రాజ్యాలకు దీటుగా భారత్ ఎదిగేందుకు మన రాజ్యాంగం ఎంతో దోహదం చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ స్ఫూర్తితో ఏఎన్‌యూలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, గణతంత్ర దినోత్సవ వేడుకల కన్వీనర్ ఆచార్య పి.సిద్దయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలోని వివిధ విభాగాలు ప్రదర్శించిన శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కొన్ని విభాగాలకు వీసీ బహుమతులు అందించారు.



భారత్ కీర్తి మెరుగౌను

గణతంత్ర దినోత్సవం సందర్భంగా చిలకలూరిపేట ఏఎంజీ స్కూల్‌లో సంబరాలు అంబరాన్నంటాయి. ఓ విద్యార్థిని జాతీయ జెండా రంగులతో రూపొందించిన భారీ గౌను ధరించి అందరినీ సంభ్రమాశ్చర్యాల్లో ముంచెత్తింది. భారత్ కీర్తి మెరుగౌనని నినదించింది. – చిలకలూరిపేట

నిమ్మకాయల ధరలు



తెనాలిటౌన్: తెనాలి మార్కెట్‌యార్డులో గురువారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.1,400, గరిష్ట ధర రూ.2,100, మోడల్ ధర రూ.1,700 వరకు పలికింది.